
# ఆ ఏరియాలో ఉన్న వారికి కంపు ఫ్రీ, బోనస్‌గా ఇతర వ్యాధులు ఫ్రీ







**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** ధర్మారెడ్డి పల్లి గ్రామంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు సిబ్బంది ఈ విషయంపై ఎన్నిసార్లు చెప్పినా తూతూ మంత్రంగా వినడం చూడడం తప్ప చేయగలిగింది ఏమీ లేదని స్పష్టంగా అర్థం అవుతుంది ప్రజా ప్రతినిధులకు కొమ్ముకాస్తున్నారా ఇతర సమస్యలపై మీరు పట్టించుకోవడం కరువైందా సిద్దిపేట జిల్లా మాజీ సీఎం కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గం ఎంఎల్ఏ గజ్వేల్ కు కూతవేటు దూరంలో ఉన్న ధర్మారెడ్డి పల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ కరువైంది డంపింగ్ యార్డు లేక చింతలకుంట కట్ట పై వ్యర్థ పదార్థాలు దర్శనమిస్తున్నాయి ఈ వ్యర్థాలను తొలగించేందుకు గ్రామంలో ఉన్న ప్రజాప్రతినిధులు మరియు గ్రామ సెక్రెటరీ పట్టించుకునే నాథులే కరువయ్యారు అక్కడ నివసించే పరిసర ప్రజల తీవ్ర అవస్థలు పడుతున్నారు – పరిసర ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకుని విషమంగా మారుతున్నాయి ఆ వ్యర్థాలతో వచ్చే దుర్వాసన ఆ చుట్టుపక్కల నివసించే వారు ఆ దుర్వాసన భరించలేక సతమతమవుతున్నారు ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కు తోచని స్థితిలో అయోమయంలో పడ్డారు డంపింగ్? యార్డుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు . పరిసర ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకుని పీల్చేగాలి విషమంగా మారుతోంది. దీంతో అక్కడ చుట్టుప్రక్కల నివసించే ప్రజలు ప్రాణాలు అరచితులు పెట్టుకుని జీవనం సాగాలంటే గగనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇక్కడ ఈగలు, దోమలు ఎక్కువయ్యాయి. డంపింగ్? యార్డు నుంచి తీవ్ర దుర్గంధం వస్తుంది. రాత్రి పూట కనీసం నిద్రపోలేని పరిస్థితి ఉంది. అటు , గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది నిర్వాహకులు మా సమస్యలు పట్టించుకోవడం లేదు' ఇకనైనా ధర్మారెడ్డి పల్లి గ్రామ సెక్రెటరీ ప్రజాప్రతినిధులు సిబ్బంది పట్టించుకోని ఈ సమస్యకు పరిష్కారం దిశగా ఆలోచిస్తారా లేదా?

# ఆదివాసీ హక్కులపై ముప్పేట దాడి

**ప్రమాదం లో అల్లూరి జిల్లా!, ఆదివాసీలు ఉద్యమానికి సిద్ధం కావాలి!.**

**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం..** ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపు. గురువారం నాడు సంక్షేమ పరిషత్(274/16) కార్యకర్తల సమావేశం రంపచోడవరం మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడు తూ, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను అమలు చేయడం లో విఫలం అవుతున్నాయని ముఖ్యం గా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి రాష్ట్రంలో ఆదివాసి చట్టాలకు రక్షణ కరువైందని, హక్కులు అందని ద్రాక్షగా మిగిలిపోతున్నాయని, ఎన్నికలకు ముందు జీవో నెంబర్ 3 పై , రంపచోడవరం జిల్లా చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు హామీలను విస్మరించి ఆదివాసులకు ద్రోహం చేయడం జరిగిందని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి రాగానే జీవో నెంబర్ త్రీ కి ప్రత్యామ్నాయంగా చట్టాన్ని తీసుకువచ్చి ఏజెన్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలన్నీ కూడా స్థానిక ఆదివాసులకు ఇస్తానని మాట ఇచ్చి ఆదివాసీలను ముంచారు, అంతేకాక అధికారంలోకి రాగానే ప్రత్యేకంగా రంపచోడవరం జిల్లా ఇస్తానని ఆదివాసులు నమ్మించి ఇప్పుడు ఉన్న ఆదివాసి జిల్లా ( అల్లూరి సీతారామరాజుజిల్లా) ని కూడా లేకుండా చేసే కుట్రలు సాగుతున్నాయి, ఈ విషయాన్ని ఆదివాసీలు తెలుసుకొని ప్రభుత్వ చేస్తున్నటువంటి కుట్రని తిప్పి కొట్టాలని ఆయన ఆదివాసులు పిలుపునిచ్చారు. రంపచోడవరం నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపే కుట్రని తిప్పి కొడతామని, ప్రభుత్వం చేస్తున్న ఈ ఆదివాసి వ్యతిరేక విధానాలకు ఆదివాసులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ చూస్తా ఊరుకోదని అయన హెచ్చరించారు. అసలు రంపచోడవరం నియోజకవర్గం యొక్క ఆదివాసి ప్రజల అభిప్రాయ సేకరణ చేయకుండా మంత్రివర్గ ఉప సంఘం తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ఎలా నిర్ణయం తీసుకున్నాదని, ప్రభుత్వం చేతిలో ఉంటే ఏమైనా చేస్తారా? అని ఆయన మండిపడ్డారు. ఆదివాసీ లా పోరాటం ఫలితం గా బ్రిటిష్ పాలకులు ఇచ్చిన ప్రత్యేక ఆదివాసి చట్టాలు, మరియు రాజ్యాంగం ద్వారా ఆదివాసీ లకు వచ్చిన ప్రత్యేక హక్కులు తప్ప ప్రత్యేకంగా ఈ పాలకులు ఆదివాసిల కోసం తెచ్చిన చట్టాలు ఏమున్నాయి అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలేరాసే హక్కు ఈ ప్రభుత్వనికి ఎవరిచ్చారు అని అన్నారు. ఆదివాసులను కేవలం మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్ప ఆదివాసులకు ఉన్న ప్రత్యేక రాజ్యాంగ చట్టాలను అమలు చేయడంలో ఈ పాలకులు విఫలం అవుతున్నారని ఆయన ఆరోపించారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కి ఆదివాసీల సమస్యలు ఎందుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. సరైన వైద్యం అందక ప్రజలు మరణిస్తున్న పట్టించుకోవడం లేదు, ఏజెన్సీ చట్టాల అమలు కాక ఆదివాసులకు హక్కులు దూరం అవుతున్న, ఉద్యోగులు రాకపోయినా పట్టించుకోవడం లేదు, మరోపక్క ఆదివాసి జిల్లా గ ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాని ముక్కలు చేసి అసలు అల్లూరు జిల్లా నే లేకుండా ఏజెన్సీ ప్రాంతాలన్నిటిని అటు పాడేరు డివిజన్ ని ఇటు రంపచోడవరం చింతూరు డివిజన్ ని మైదాన ప్రాంతాల్లో కలిపే కుట్రలు సాగుతున్న ప్రభుత్వంలో ఉన్న ఆదివాసి ప్రజాప్రతినిధులకు ఎందుకు అర్థం కావటం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి చట్టాల కన్నా, ఆదివాసి హక్కుల కన్నా పార్టీనే ముఖ్యం అనుకుంటే రాబోయే ఎన్నికల్లో ఎస్టీ రిజర్వేషన్ తో రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే వారికి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. రంపచోడవరం జిల్లా సాధ్యం కానప్పుడు యధావిధిగా అల్లూరి జిల్లాలోని ఉంచాలి గాని కొత్తగా తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని



చూడటం దుర్మార్గమైన చర్యని కావున ఆదివాసీల అందరు కూడా ఈ విషయంపై మేల్కొని అల్లూరి జిల్లాను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే నెల 3 తేది సోమవారం నాడు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిరక్షణకై, మరియు రంపచోడవరం నియోజకవర్గం తూర్పుగోదావరి జిల్లాలో కలిపే ప్రభుత్వ కుట్రకు తిప్పి కొట్టడానికి ఆదివాసి ప్రజానీకంతో రంపచోడవరం నందు నందు భవిష్యత్ కార్యాచరణ దశలవారి ఉద్యమ కార్యాచరణ కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఉద్యమ ప్రణాళిక ను పకటించానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, నాయకులు కలముల ప్రసాద్ దొర, జోగి రాజు, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను జాబితా నుంచి తొలగించండి

**తెలంగాణ రాష్ట్ర ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఐటీడీఏ ఏటూరు నగరం ముట్టడి కార్యక్రమం జయప్రదం చేయండి**

**ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ అధ్యక్షుడి సోలం హరి శంకర్**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** కరకగూడెం మండల కేంద్రంలో కరకగూడెం మండల అధ్యక్షుడు చందా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మణుగూరు డివిజన్ అధ్యక్షుడు సోలం హరిశంకర్ మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 3న ఐటీడీఏ ఏటూరు నాగారం ముట్టడి కార్యక్రమం విజయంతం చేయ్యాలి అని ఆదివాసి ప్రజానీకానికి ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.1977 సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ పార్లమెంటు స్థానాల పునవ్యవస్థీకరణ లో భాగంగా ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేత 149 జీవోతో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలపడం జరిగింది. ఇది ముమ్మాటికి భారత రాజ్యాంగ 342 ఆర్టికల్ ప్రకారం చట్ట విరుద్ధం, భారత పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం గాని రాష్ట్రపతి ఆమోదం గాని లేకుండానే ఎస్టీ జాబితాలో కలపడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు నిజమైన ఆదివాసీలకు భారత రాజ్యాంగం ద్వారా దక్కవలసిన విద్యా ఆర్థిక రాజకీయ ఉద్యోగ రిజర్వేషన్ ఫలాలును దొడ్డి దారిన వచ్చిన లంబాడీలు అనుభవిస్తున్నారు. దీని ద్వారా నిజమైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంది. దీనిపై ఇటీవల కాలంలో ఆదివాసి ప్రజాప్రతినిధులు సుప్రీంకోర్టును కూడా న్యాయపోరాటం కోసం ఆశ్రయించడం జరిగింది. న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఆదివాసులపై లంబాడి సామాజిక వర్గం వారు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆదివాస సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు కరెక్ట్, ఒకపక్క న్యాయ పోరాటం చేస్తూనే మరోపక్క ప్రజా పోరాటం చేయాలని ఉద్దేశంతో నవంబర్ 3న ఐటీడీఎ ఏటూరు నాగరం ముట్టడి కార్యక్రమం ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమంలో మణుగూరు డివిజన్ పరిధిలో అన్ని మండలాల నుంచి ఆదివాసి ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసుల ప్రజా పోరాటం ముందుకు సాగాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తుర్రం రవికుమార్, మండల అధ్యక్షుడు చందా రామకృష్ణ, పినపాక మండల అధ్యక్షుడు పడిగ అశోక్, పినపాక ప్రధాన కార్యదర్శి పడిగ వీరభద్రం, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్, ఉప అధ్యక్షుడు కొండ్రు నాగేందర్, మండల కార్యదర్శి వాడ రాంబాబు, గొగ్గల కోటేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అకాల వర్షం అపార నష్టం

**మొంథ తుఫాన్ బీభత్సం చేతికి వచ్చిన పంట నీటి పాలు**



**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాలతోపాటు బావుసాయిపేట మరియు గోవిందరావు పల్లి గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా ఆరు నెలలు కష్టపడి పండించిన కోతకొచ్చిన పంటలు నీటి పాలయ్యాయని, కోసిన ధాన్యం తడిసి ముద్దైందని రైతన్నలు కన్నీటి పర్యంతమయ్యారు. రైతు పేరుకే రాజని కానీ ఇలా ప్రకృతి విలయతాండవానికి ఏదో ఒక రకంగా ప్రతిసారి బలి కావాల్సిందేనని రైతు ఆర్థికంగా నిలదొక్కుకొనే పరిస్థితి ఎప్పుడొస్తుందోనని, తాను పండించిన పంట కోసీ కుప్పనూర్చి అమ్ముకునే వరకు భరోసా లేదని రైతులు బాధపడుతున్నారు. పూర్తిగా కోత కోసం ఎండిన పొలాలు ఇలా భారీగా కురిసిన వర్షాల వల్ల పూర్తిగా నీటితో నిండిపోయాయి దీనివలన ఇంకా 15 రోజుల వరకు హార్వెస్టర్స్ నడిచే పరిస్థితి లేనందున అందరూ వరి కోయడం కోసం చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. అలాగే పడిపోయిన వరి ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. నిన్న సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మూలవాగు పొంగిపొర్లింది. వర్షాకాలం పూర్తయి చలికాలం వచ్చిన తర్వాత కూడా ఇలా అనుకోకుండా వచ్చిన తుఫాను వల్ల రైతులు చాలా వరకు నష్టపోయారు కావున నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు కోరుకుంటున్నారు.

## మణుగూరులో పట్టుబడ్డ గంజాయి

**చైతన్య కార్యక్రమంతో ప్రజల్లో అవగాహన పెరిగింది**

**3.50 కేజీల గంజాయి స్వాధీనం**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్య (డ్రగ్స్ పై యుద్ధం) కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్య రావడంతో ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో గల చల్ల శ్రీనివాస్ నరసయ్య ఇంట్లో గంజాయి ఉందని సమాచారం ఇవ్వగా ఉన్నత అధికారులకు తెలియజేసి గవర్నమెంట్ పంచుల సమక్షంలో డీఎస్పీ ఉత్తర్వుల మేరకు చల్లా శ్రీనివాస్ ఇంటిని సోదా చేయగా ఇంట్లో 3.5 కేజీల గంజాయి దొరకటం జరిగింది. అతన్ని విచారించగా తన అన్న కొడుకు అయినటువంటి చల్ల సతీష్ తన స్నేహితుడు రేపాకుల సాగర్ కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే గంజాయి అమ్మితే వస్తాయని చెప్పి వారిద్దరూ సీలేరు నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతుంటారు అని చల్లా శ్రీనివాస్ కూడా అమ్ము కోవచ్చు అనే ఉద్దేశంతో ఇంట్లో నిల్వ ఉంచగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు నిన్నటి రోజు అనగా 29/10/2025 న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చల్ల శ్రీను ఇంట్లో గల 3.5 కేజీల గంజాయి స్వాధీన పరుచుకొని శ్రీనివాస్ పై మరియు సీలేరు నుండి గంజాయి తీసుకు వస్తున్నటువంటి చల్లా సతీష్ మరియు రేపాకుల సాగర్ పై కేసు నమోదు చేయటం జరిగినది చల్లా శ్రీనివాసను ఈరోజు రిమాండ్ పంపించడం జరుగుతుంది అంతకుముందు చల్లా సతీష్ మరియు సాగర్ లను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొనారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం..**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో మరో మానవతా సేవా కార్యక్రమం నిర్వహించారు. రామానుజవరం పంచాయతీ పరిధిలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన ఎరుపెల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెకు రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ రామానుజవరం పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షుడు లేళ్ల కృష్ణ సారథ్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ "సామాజిక బాధ్యతగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుంది. ప్రజల సమస్యలు పార్టీకి ప్రాధాన్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మణుగూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడు అక్కి నరసింహారావు, గ్రామ నాయకులు బొగ్గుల నాని, గంధం నతనేలు, మండారు సతీష్, పిట్టల పోతురాజు, రాజబోయిన కృష్ణ, నడికోప్పుల సిద్ధు, పిట్టల శ్రీను, కారం మనోహర్, చరప వంశీ, మడకం నాగేంద్రబాబు, సిరిగిడి చిన్న, వలిశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఎరుపెల్లి లక్ష్మి కుటుంబ సభ్యులు గురు బాబు, దుర్గమ్మ, సూరిబాబు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవలో ముందుండే బిఆర్ఎస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

